
# బంగారునాణెం

## మల్లాది సూరిబాబు






"మీకోసం ఎవరో వచ్చారండీ" అని మా నౌకరు చెప్పగానే మేడమీదనుంచి క్రిందకు దిగి వచ్చాను. ఆయినని చూడగానే, అనుకోకుండానే మనసులో ఎంతో గౌరవమైన భావం కలిగింది.

మంచి స్ఫురద్రూపి, పండు ముదుసలి. చూడడానికి అంతులేని తేజస్సు మనిషిలో. చూస్తూండగానే వారికి నమస్కారం పెట్టాను. 'రండి! దయచేయండి' అన్నాను. ఆయన నావంక అర్థంకానట్లుగా చూశాడు. చూస్తే మనప్రాంతంవాడు కాడేమోనని ఇంగ్లీషులో చెప్పాను 'దయచేయండి 'రండి' కూర్చోండి' అని. ఆయన సంకోచపడుతూనే వచ్చి కూర్చున్నారు. నా వంక చూచి "తమరేనా? రామచంద్రయ్యగారూ" అని అడిగారు. "మిమ్మల్ని గురించి నే విన్నాను మీతో చిన్నపని వుంది. చిన్న సహాయంకోసం వచ్చాను."

నావల్ల వీరికి జరిగే సహాయమేమిటో నా కర్థంకాలేదు. ఎందుకంటే ఒకరివల్ల సహాయాన్ని ఆశించే మనిషిగా ఆయన కన్పడలేదు. మనిషిచూస్తే చాలా సంపన్నుడులాగా వున్నాడు. ఆ వేసుకున్న దుస్తులుగానీ, ఆ పద్ధతిగానీ చూస్తే చాలా సంస్కారవంతుడులాగా కన్పిస్తున్నాడు.

"చెప్పండి! నేనేం చెయ్యాలో?"

"ఈమధ్య నేను కాశీ వెళ్ళానండీ! వెళ్ళినప్పుడు అక్కడ ఏదో సంభాషణలో తమ పేరుగూడా వచ్చింది. 1897లో 'నారాయణ్ కాళే అండ్ కంపెనీవారు వారు ప్రచురించినటువంటి 'యోగవాశిష్ఠం' మీవద్ద ఉందని తెల్సుకున్నాను. ఆ కాపీ ఒకసారి నాకు కావాలి. దానినిమిత్తంగా నేను ఇక్కడికి వచ్చాను."

ఆ కాపీ నాదగ్గర ఉన్నట్లుగా ముగ్గురు నల్గురు సన్నిహిత మిత్రులకు తెలుసు. అది అపురూపమైనటువంటి వస్తువు అవడంవల్ల దాన్ని భద్రంగా ఈరోజువరకూ ఇనప్పెట్టెలో పెట్టి భద్రంగా దాచుకున్నాను.

"ఎవరు చెప్పారండీ మీకు ఈ విషయం?" అని అడిగాను.

"దీక్షితులుగారు చెప్పారండీ! దీన్నిగురించి చర్చ వచ్చినప్పుడు మా దగ్గరవున్న గ్రంధాల్లోనూ, వారిదగ్గరవున్న గ్రంధాల్లోనూ పాఠ్య భేదాలు కన్పింస్తుంటేనూ 'ఏదీ మా రామచంద్రయ్యగార్ని అడగండి. వారిదగ్గర వుంది. మీకన్ని సంశయాలు తీరుతాయి.' అని చెప్పినప్పుడు మీ అడ్రెసుతీసుకోవడం జరిగింది.

అంటే "మీకు" యోగవాశిష్ఠంవారి ఉద్గ్రంధము మాదగ్గర 4 వాల్యుమ్స్‌లో వుంది. దాదాపు సంవత్సరం పడుతుంది కదా!" అని నే నాలోచించుకుంటూ-

"మీకు దీంట్లో ఏభాగం కావాలి?" అని అడిగాను.

"నాకు గ్రంథం అంతా ఒక్కసారి కావాలి! నేను ఒక చిన్నపని చేస్తున్నాను. షుమారు ఐదారు నెలలు పడుతుంది. ఈపని ఒకరోజులో జరిగిపోవచ్చు, లేకపోతే ఆరునెలలు పట్టవచ్చు. అందుకని ఈ పుస్తకం షుమారు 3, 4 నెలలు నావద్ద ఉంటేనే మంచిది. నాకు కావాలి." నేను ఒక్కక్షణం సంకోచించాను. పుస్తకం ఇవ్వడానికి నాకేం సంకోచంలేదు. కానీ ఒకవేళ పుస్తకం ఏదన్నాకారణంచేత రాకపోతే, ఆ పుస్తకం మళ్లీ నాకు బజార్లో దొరికే అవకాశంలేదు. చాలా మంది ఆ పుస్తకాన్ని ప్రింటుచేశారు కానీ, ఈ ఎడిషనుమాత్రం లేదు.

నేనాలోచిస్తుండగానే, ఆయన జేబులోంచి ఒక బంగారునాణెం తీసి బల్లమీద పెట్టాడు.

"నేను ఈ పుస్తకం మీకు తీసుకువచ్చి ఇచ్చేదాకా దీన్ని మీదగ్గర ఉంచండి" అని అన్నారు.

నాకు ఆశ్చర్యమువేసింది. రవ్వంత కోపంకూడా వచ్చింది.

విద్యార్థులమధ్య, పండితులమధ్య ఈ పుస్తకాలు యిచ్చి పుచ్చుకోవడమనేది మామూలు. సహజంగానూ, సామాన్యంగానూ జరుగుతూండే విషయమే. దాంట్లో కొత్త విషయమేమీలేదు. కానీ, దానినిమిత్తంగా మనదగ్గర ఏదో ఒక వస్తువు 'తనఖా పెడుతున్నట్లు'గా వున్న పద్ధతి నాకు కొంచెం చివుక్కుమనిపించింది. నేను ఆ నాణెంవంక చూచాను. మనస్సుకి ఆశ్చర్యంవేసింది. అది యిటు విక్టోరియా మహారాణి నవర్సాకాదు. అంతకంటే పెద్ద సైజు 'నాణెం'. రూపాయికంటే పెద్దదిగా వుంది. లావుగావుంది. బంగారంతో చేసింది. దాంట్లో ఏవో రకరకాల అక్షరాలు, ఒక విచిత్రమైన బొమ్మకూడా ముద్రించివుంది.

కుటుంబంలో అనాదిగా వస్తూవున్న వస్తువై వుండవచ్చు వారిని చూడగానే అన్పించింది. అది-ఆ వస్తువును మనదగ్గర పెట్టుకుని ఆ పుస్తకాన్ని యివ్వడం అనేటువంటిది నాకే చిన్నతనమన్పించింది.

"అవసరంలేదు. మీరు తీసుకెళ్ళండి. ఫర్వాలేదు పుస్తకం చదివి యిద్దురుగాని, నాకుమాత్రం మూడు నెలల్లో పంపిస్తే బాగుంటుంది. నేనుకూడా అప్పుడప్పుడు చదువుతుంటాను. ఆ గ్రంథం ఎంత అపరూపమైనదో మీకు తెలియనిది కాదుకదా!" అంటే ఆయన నమస్కారంపెడుతూ "మీరు ఈ నాణెం మీవద్ద వుంచుకుంటామూ అంటేనే నేను ఈ పుస్తకం తీసుకెళ్తాను. నేను వుండేది యిక్కడికి చాలా దూరం. దాదాపు వెయ్యి మైళ్ళుపై దూరం. నే నెవరో మీకు తెలియదు. దీక్షితులుగారి పేరు చెప్పబట్టి మీరు నాతో మాట్లాడారు ఇంతసేపు. మరి నన్ను నమ్మచ్చో, నమ్మకపోవచ్చోకూడా మీకు తెలీకపోవచ్చు. ఒక అపురూపమైన వస్తువు మీరు యిస్తున్నప్పుడు ఆ వస్తువుని మీకు నేను భద్రంగా యిస్తాను అని హామీ చెప్పడంతప్ప, యింకోవిధంగా అన్యవిధంగా మీరు భావించవద్దు."

వద్దనుకుంటూనే నేను ఆ బంగారు నాణెం వంక చూశాను. దాంట్లో నాక్కనిపించిన ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే వెనకవైపు ఏవో కొన్ని అక్షరాలువున్నై. ముందువేపు మాత్రం 'అమ్మవారి' మూర్తి వుంది. ఒక్కక్షణం ఆవిడ 'లక్ష్మి'లాగానూ, ఒక్కక్షణం 'పార్వతి'లాగానూ, ఒక్కక్షణం 'సరస్వతి' లాగానూ కనిపిస్తూంటే నా మనస్సులో భావనలో ఆలోచనలో అది కనికట్టేమో అని అనిపించింది. నేను ఏమీ మాట్లాడలేదు. దానిని జాగ్రత్తగా ఒక మెత్తటి గుడ్డలో పొట్లంకట్టి, ముడివేసి రవ్వంత పసుపు అటూ యిటూ అంటించి, దానిమీద కొంచెం కుంకుమపెట్టాను. మనింట్లో వుండే దేవతార్చనలో వుండే 'అమ్మవారి'కి దానిని చూపించి ఇనప్పెట్టెలోపెట్టి తాళంవేశాను. వారడిగిన 'యోగవాసిష్టం గ్రంథం' వారికి యిచ్చేశాను. అతను వెళ్ళిపోయాడు. ఆ విషయం నేను మరిచిపోయాను. నిత్యమూవుండేటువంటి సంసారిక ఈతిబాధలలో ఈ విషయం మనస్సులోకి రాలేదు. మూడునెలలు గడచినవి. వారు వచ్చారు. వస్తూ వారు ఈసారి చేసిన మంచిపని ఏమిటంటే, నాదగ్గర తీసుకువెళ్లిన పుస్తకానికి జాగ్రత్తగ బైండింగ్ చేయించి, వాటికి పైన చక్కటి అట్టవేసి, నా పేరు అందమైన అక్షరాలతో వ్రాయించి తీసుకువచ్చారు.

నేను ఆ పుస్తకాలు చూశాను. చాలా ఆనంద పడ్డాను. అవ్వి లైబ్రరీలో పెట్టుకుంటూ, వారి 'బంగారు నాణెం' కోసం ఇనప్పెట్టె తెరవబోతుంటే, "అది అక్కడే ఉంచండి! నాకు ఇంకా కొన్ని పుస్తకాలు కావాలి" అని. అన్నారాయన. అంటే

# ఈ వారం దెయ్యం కథ


ఎంత దేవుడి విచిత్రాకృతులు ఎన్నో ఎన్నెన్నో....

* అసలు గణపతులు ఎందరు?
* విశ్రాంతి తీసుకుంటున్న 'గణపతిని' చూడాలనుకుంటున్నారా?
* కొబ్బరి కాయల గణపతి ఎలా వుంటాడు?
* గణపతిని ఆరాధించడమంటే పత్రీ-పుష్పాలతో పూజ చేయడమేనా?
* సంగీత గణపతికి పీఠం హార్మణీయా?

ఈ ప్రశ్నలకు సచిత్రంగా సమాధానాలు కావాలంటే

వినాయకుని వివిధరూపాలు ప్రత్యేకసంచికలో దర్శించాలంటే...

24-8-'90

ఆంధ్ర సచిత్రవార పత్రిక వినాయకచవితి ప్రత్యేక సంచిక కొని చదవాల్సిందే!



చెప్పాను. పుస్తకం కావాలంటే మీరు తీసుకు వెళ్లండి! ఈ నాణెం నాకు అక్కరలేదు. దానితో నాకు పనిలేదు" అని అన్నాను.

"కాదు కాదు మీరు ఉంచండి. నేను, కావాల్సినపుడు నేనే అడిగి తీసుకు వెళ్తాను. మీదగ్గరున్న మాదగ్గరున్న ఒకటే, మీ దగ్గర వుంటేనే అది క్షేమంగా వుంటుంది" అని వారంటూ "ఇంకో విషయం గూడా విన్నాను. మీదగ్గర 'యాస్కనిరుక్తము' కూడా వుందని తెలిసింది. అది ఎప్పటిదో- పోర్లు విలియమ్స్ వారు ప్రింటు చేసినది మీ దగ్గర వున్నదని మిత్రుల ద్వారా తెలిసింది.

'దీక్షితులుగారేనా' అని అడిగాను.

"వారు కాదండీ, ఇంకెవరో, పేరు సరిగ్గా గుర్తు లేదండి. పండిత సభలో చెప్పారు. "రామచంద్రయ్యగార్ని అడగండి" 'నిరోక్తం' మీకు ఇస్తారు తీసుకు వెళ్లవచ్చని. అది నాకు ఒకసారి ఇచ్చినట్లయితే రవ్వంత నాకు సహాయ పడుతుంది. కొన్ని కొన్ని పాత గ్రంథాల్లో మాటలు కొరుకుడు పడటం లేదు. 'నిరోక్త' మన్నా సహాయం చేస్తుందేమో అని అనుకుం టున్నాను. మిమ్ములను అర్థిస్తున్నాను."

సరే నేను ఆలోచించి దాంతోపాటు "అయ్యా 'భామతి' గూడా తీసుకు వెళ్లండి అప్పుడు దీంట్లో తెలియని సందేహాలు దానిలో దొరుకుతాయేమో! మళ్లీ ప్రత్యేకంగా దాని కోసం రావడం దేనికి" అన్నాను.

కాదులెండి 'నిరుక్తం' చాలు! అని వారు తీసుకువెళ్లారు.

నాల్గు నెలలయింది. అయిదు నెలలు అయింది వారు రాలేదు. ఆ పుస్తకం విషయం నేను మరిచిపోయాను. మర్చిపోయిం తర్వాత ఒక రోజు ఆయన అకస్మాత్తుగా నాకు 'కలకత్తా'లో కన్పించారు. కనపడి, ఆయనే గుర్తుపట్టారు. పలకరించారు. కాసేపు మాట్లాడారు.

# బంగారునాణెం

మళ్లీ మీ ఊరు రావాలండీ, నేను చేసిన చిన్న పొరపాటు ఆ రోజునే 'వాచస్పతీయం' తీసుకువెళ్తే బాగుండేది. 'భామతి' చదువుతుండేవాడిని- నా పని పూర్తి అయ్యేది. చెప్తూ "వచ్చే నెలలో పౌర్ణమినాడు వస్తాను ఇంటిదగ్గర ఉంటారు కదా!" అని అడిగారు.

ఆ రోజు ఆయన వచ్చారు. వచ్చినపుడు కూడా ఈ 'బంగారునాణెం' నా దగ్గరనుంచి తీసుకువెళ్లడానికి ఒప్పుకోలేదు. కలకత్తా నుంచి ఎన్నో రకరకాల పదార్థాలు తీసుకువచ్చారు. వస్తూ వస్తూ ఎప్పుడూ లేనటువంటిది 'కృత్తివాస రామాయణం' కూడా ఒక కాపీ తీసుకు వచ్చారు. తీసుకువచ్చి మన ఇద్దరి స్నేహానికి గుర్తుగా మీ వద్ద ఉంచుకోండి' అంటే!

నేను నవ్వుతూ, "నా దగ్గర బంగారపు నాణేలు ఏవీ లేవే" అని అన్నాను.

"ఇది మనస్కృతికి చిహ్నం'. ఇది నా చిన్న కానుక" అనినేను 'వాచస్పతీయం' వారికిచ్చివేస్తూ "బాబూ! మీ బంగారునాణెం మీరు తీసుకు వెళ్లండి. మనం స్నేహితులం! మన మధ్య తాకట్లూ వాకట్లూ అక్కర్లేదు" అని అన్నాను.

ఈ సారి కూడా ఆయన పుచ్చుకోలేదు. గుమ్మందాకా వెళ్లి తిరిగి వస్తూ, ఉన్నట్లుండి "అన్నట్లు చెప్పడం మరిచి పోయాను. నా అడ్రసు మీ దగ్గర లేదుగదా. ఈ కాగితం మీ వద్ద ఉంచుకోండి" అని వారి లెటర్ హెడ్ ఒకటి తీసి నాకిచ్చారు.

ఆ కాగితం చూడగానే నాకు ఆశ్చర్యం వేసింది. అది ఎప్పుడో అనాదిగా ఇంగ్లండు నుంచి ఇంపోర్టు అయిన కాగితంగా నాకనిపించింది. దానిమీద వారి పేరు, ఆయన అడ్రెసు అన్నీ ఉన్నవి. సరే అన్నాను. ఇది కూడా తీసుకువెళ్లి ఆ నాణెం దగ్గర పెట్టాను. నాల్గు నెలలు అయింది, ఐదు నెలలు అయింది. దీన్ని గురించి ఆలోచన లేదు.

ఒకసారి కలకత్తా వెళ్లాను ఎలా వున్నారో పెద్ద మనిషి ఒకసారి పలుకరించి వద్దాం అని. చూచి చాలా రోజులయిందని సంకల్పం కలిగి, వారి కోసం వెళ్లాను. ఆ అడ్రసు వెతుక్కుంటూ వెళ్తే దాన్ని చెప్పగల్గిన వారెవరూ నాకు కన్పడలేదు. ఆ ప్రాంతాలు, రూపురేఖలు అన్నీ మారిపోయాయి. ఒకతను మాత్రం చెప్పాడు.

"సుమారు వలభై యాభై సంవత్సరాలు క్రితం ఈ ప్రాంతంలో ఆ ఇల్లు వుండేదేమో! ఇప్పుడవేమీలేవు." నా మనస్సు చివుక్కుమన్నది. నాకేదో భయం కూడా వేసింది. పుస్తకం విలువకంటే కూడా, ధరకంటే గూడా, ఆ పుస్తకాన్ని మళ్లీ నేను కొనుక్కోలేను. కంగారుపడుతూ ఇంటికి తిరిగి వచ్చాను. ఇనపపెట్టె తెరిచాను. ఆ 'బంగారునాణెం' నాకు కన్పించలేదు. తెలియని భయం ఏదో ఆవేశించింది.

లైబ్రరీ తెరిచి పుస్తకాలన్ని చూడటం మొదలు పెట్టాను. ఆశ్చర్యం! 'వాచస్పతీయం' అక్కడే వుంది. 'కృత్తివాస రామాయణం' కూడా అక్కడే వుంది. వాటిలో మార్పులేమీ లేవు. మళ్లీ తిరిగి వచ్చాను. ఇల్లంతా వెతికాను. ఇనపపెట్టెలో వుండే బంగారు నాణెం ఎప్పుడు చేరిందో తెలియదుగాని దేవతార్చనలో అమ్మవారి పాదాల చెంత వుంది. ఆ నాటికీ ఈ నాటికీ ఆయన మళ్లీ తిరిగిరాలేదు. పుస్తకం గురించి అడగలేదు- 'నాణెం' తీసుకువెళ్లలేదు. ○

